# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 06 జనవరి, 2025 | పేజీలు : 4


## కాంగ్రెస్‌లో చేరిన ఏకుల రాజారావు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** బిఎస్పి పార్టీ సినియర్ నేత, ఈసి మెంబర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. ఏకుల రాజారావు ఆదివారం టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో, ఎంఎల్‌ఏ బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాగర్‌లో గిరిజన ఆదివాసి కాంగ్రెస్ ప్రతినిధులు శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కా ర్యక్రమానికి వెళుతుండగా మార్గం మధ్యలో మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రంలో కాసేపు ఆగి పార్టీ నాయకులు, కార్యకర్తలతో మహేష్‌గౌడ్ ముచ్చటించారు. రాజారావు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చేరుతున్నామన్నారు.

### రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు

# డ్రైవర్లకు మెరుగైన కంటిచూపు

### రహదారుల భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/చిట్యాల :** రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు మెరుగైన కంటి చూపు కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మాత్యులు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రహదారుల భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై గల ఒక హోటల్ ఆవరణలో ఆదివారం డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్ళే వారు తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. డ్రైవర్లు, ప్రజలు రహదారి నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.హైదరాబాద్, విజయవాడ రహదారిపై ప్రతి రోజు సుమారు 80 వేల వాహనాలు తిరుగుతున్నాయని అన్నారు. చిట్యాల, నార్కట్‌పల్లి పరిధిలో రోడ్డు ప్రమాదాల స్పాట్‌లు ఎక్కువగా ఉన్నాయన్నారు. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు మే చివరినాటికి టెండర్లు పూర్తి చేసి పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఉద్దేశించి చేపట్టిన కంటి వైద్య పరీక్షల శిబిరాలకు ప్రతీక్ ఫౌండేషన్ తరఫున అవసరమైతే తన సహకారాన్ని అందిస్తానని కోమటిరెడ్డి వెల్లడించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సమయాభావం, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో డ్రైవర్లు తమ కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేస్తారని, వారి కోసం ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే కంటి అద్దాలను అందించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్, రవాణా శాఖ డిప్యూటి కమీషనర్ వాణి, జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, డిడిఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌డిఓ లావణ్య, ఆర్‌టిఓ అశోక్‌రెడ్డి, చిట్యాల, నల్లగొండ మున్సిపల్ చైర్మన్లు కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎఎన్‌సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి: మంత్రి కోమటిరెడ్డి

**ప్రజాపక్షం/ నల్లగొండటౌన్ :** గర్భిణి స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న ఎఎన్‌సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం నల్లగొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని,అంతే కాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను,విభాగాలను పరిశీలించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్‌కు ప్రతి నెల రూ.15000 పారితోషకం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూ పారాణి ఉన్నారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐలో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

# భూమిలేని రైతుల గురించి కెసిఆర్ ఎప్పుడైనా ఆలోచన చేశారా?

### రైతు భరోసాపై ప్రతిపక్షాలకు డిప్యూటీ సిఎం భట్టి కౌంటర్

**ప్రజాపక్షం/బీబీనగర్:** మిగులు రాష్ట్రాన్ని చేతుల్లో పెడితే భూమి లేని రైతుల గురించి ఏనాడూ ఆలోచించని బిఆర్‌ఎస్‌కు అసలు బుద్ధుందా.. అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటు విమర్శలు చేశారు. ఆదివారం బీబీనగర్ మండల కేంద్రానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తోందని ప్రభుత్వంపై బీఆర్‌ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. బీజేపీ మాదిరిగా తాము పీఎం కిసాన్‌కు విధించినట్లుగా రకరకాల కండీషన్లను పెట్టలేదన్నారు. సాగుచేసే భూములకు ఎలాంటి షరతు లేకుండా రైతు భరోసా ఇవ్వబోతున్నామన్నారు. బీజేపీ వాళ్లు ఎంత తక్కువ మాట్లాడితే వాళ్లకు అంత మంచిదని భట్టి చురకలంటించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకు రూ.12 వేల ఆర్థిక సహాయం చేయబోతున్నామన్నారు. రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం క్లారిటీ ఇచ్చారు. దళితులకు మూడెకరాలు భూమి, ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి అని చెప్పి బీఆర్‌ఎస్ పార్టీ నెరవేర్చిందా? నోరుంది. కదా అని ఏదిపడితే అది




మాట్లాడటం, డబ్బుంది కదా అని సోషల్ మీడియాలో ఏది పడితే అది ప్రచారం చేయించుకోవడం తగదని మండిపడ్డారు. మీ వల్ల ఈ రాష్ట్రం ఎంత దర్భరంగా మారిందో రాష్ట్ర ప్రజలకు అంతా తెలుసని కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మాదిరిగా చేయని పనిని కూడా చేస్తామని చెప్పుకోమని రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్ట్యా రూ.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. మంత్రి మండలి నిర్ణయం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బట్టి పేర్కొన్నారు. ఆయన వెంట భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## స్వర్ణగిరి క్షేత్రంలో 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మానెపల్లి హీల్స్ పై నిర్మించిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి స్వర్ణగిరి క్షేత్రంలో ప్రజాపక్షం దిన పత్రిక క్యాలెండర్‌ను ఆలయ నిర్వాహకులు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణలు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రజల గొంతుకగా ప్రజాపక్షం దినపత్రిక ప్రజాస్వామ్యంలో తనదైన పాత్ర పోషిస్తుందని అన్నారు. జర్నలిజం విలువలను కాపాడుతూ పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ ప్రతీ అక్షరం ప్రజల కోసం అనే నినాదంతో ప్రజలవాణి వినిపిస్తుందన్నారు. ఎప్పటికప్పుడు వార్తలను పాఠకుల ముందుంచుతూ విశేష ప్రజాధారణ పొందిందని, భవిష్యత్‌లో వినూత్న రీతిలో వార్తా కథనాలు రాసి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రజలు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో భువనగిరి రిపోర్టర్ బొబ్బిలి ఉమామహేశ్వర్, భువనగిరి రూరల్ రిపోర్టర్ కనక బాలకృష్ణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** విద్యార్థులను చదువుతోపాటు సమాజ సేవకులుగా తీర్చిదిద్దాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉందని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పిఆర్‌జి గార్డెన్‌లో కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హై స్కూల్‌లో నిర్వహించిన 32వ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే బాధ్యతని, చదువు తన కుటుంబాన్ని సమాజాన్ని దేశాన్ని బాగుపడే విధంగా ఎదగాలని వారు కోరారు. పకృతి వైద్య నిపుణులు కేవై రామచంద్రరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఊరూరు ఆరోగ్య సమ్మేళనాలు గ్రామీణ ప్రాంత ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయని సమాజంలో ప్రజలకు వచ్చే జబ్బుల గురించి వివరించిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి, అధ్యక్షత వహించగా వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఈసారపు అక్షయ గౌడ్, ఈ.శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రఘునందన్, వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.





## క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: స్థానిక ఫెయిత్ బంజారా ఆశ్రమ చిన్నారులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లను చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలోని రోషమ్మ గారి వీధిలో శ్రీరామచంద్ర మల్టి స్పెషాలిటి వైద్యశాలలో హైదరాబాద్ ఓమేగా హాస్పటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ నాగూర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీరామచంద్ర మల్టి స్పెషాలిటి హాస్పటల్ నిర్వాహకులు శెట్టి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని కోదాడ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఒబిసిలో చేర్చాలి



ప్రజాపక్షం/ రామన్నపేట: వీర శైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీలో చేర్చాలని వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ లింగ బలిజలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జిడుగుల ఆదిప్ప, పురాణ మఠం మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు మోటకాళ్ల వీరేష్, అమీరిశెట్టి భద్రయ్య, రామ్ శివకుమార్, గోదుమల సంగప్ప, బాపూరి మల్లికార్జున్, ఆళ్ల బాలకృష్ణ, పోగాకు కొండయ్య, ఏనూతల రమేష్, పల్లం మనోజ్ కుమార్, భద్రప్ప, అన్నపూర్ణ, భాగ్యమ్మ, సరిత, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/కోదాడరూరల్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎంఎల్ఏ పద్మావతిరెడ్డి కోరారు. ఆదివారం కోదాడ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో దొరకుంట గ్రామానికి చెందిన 11 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాదరెడ్డి, పాలకి సురేష్, ఒగ్గు నాగేంద్రబాబు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రజా స్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వాలు రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండలేరని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. ఆదివారం జేవీవీ, ప్రొగ్రెస్సివ్, సమూహ రైటర్స్ ఫోరం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సామాజికవేత్త డాక్టర్ రాజు అధ్యక్షతన పట్టణంలోని బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధానంలో మనిషి మనిషికి చాలా తేడాలు ఉన్నాయన్నారు. సరైన విధానంలో ఆలోచించినట్లయితే రాజ్యాంగం అందరికి సమన్యాయాన్ని కల్పించిందన్నారు. జేవీవీ నాయకులు, డాక్టర్ ముప్పా రామారావు, విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య, సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, నాయకుల ఉదయ, రెమడాల పరుశురాములు, కందుకూరి సుదర్శన్, కొండల్‌రెడ్డి, కోల శ్రీనివాస్, గణేష్, మౌజం హుస్సేన్, సాహితి, అరుణ, సుజాత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ యోజన పథకాన్ని ప్రతి రైతుకు వర్తింపచేయాలి



ప్రజాపక్షం/ రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన పథకాన్ని అర్హులైన ప్రతి రైతుకు వర్తింప చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, టీడీపీ మండల నాయకులు బత్తుల సత్తయ్యలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పీఎం కిసాన్ యోజన పథకాన్ని రూ.6వేలను ఇస్తుందని, అయితే పతకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి 2018 డిసెంబర్ వరకు అప్లయ్ చేసుకున్న వారికే ఇస్తుందని, ఆ తరువాత మార్పులు చేసుకున్న వారికి కూడా పథకాన్ని వర్తింప చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం నగదు సహాయం అందించాలన్నారు. పీఎం కిసాన్ యోజన పథకాన్ని అందరికి వర్తింపచేసేలా రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి అవకాశం కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో రైతులు ఎర్ర వెంకటేశం, బోయపల్లి రామలింగయ్య, గొరిగె కృష్ణ, స్కైలాబ్, నరసింహా, యాదయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ప్రజాపక్షం/మునగాల: షరతులు లేకుండా రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు 12వేలు వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల కోసం ప్రజలు ఎంతోకాలం నుండి ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఇండ్లులేని పేదలకు రాజకీయాలకు అతీతంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని కోరారు. తక్షణమే అర్హులందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్‌రెడ్డి, వెంకన్న, ఉపేందర్, మల్లారెడ్డి, నాగయ్య, కృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చి మాట మార్చిన ముఖ్యమంత్రి



ప్రజాపక్షం/ నల్లగొండటౌన్ : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 27వ రోజుకు చేరింది ,సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు బజ్జీలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పథకమని దాటవేత ధోరణితో మాట్లాడుతున్నారని ఎన్నికల ముందు మా వ్యవస్థపైన పూర్తి అవగాహన ఉన్నది అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నే పరిష్కరిస్తానని మాట ఇచ్చి ఇప్పుడు మాట మారుస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పాలడుగు పుష్పలసాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, సింగం జానకి తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ వెంకటేష్‌కు శుభాకాంక్షలు



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : సినీ హీరో విక్టరీ దగ్గుపాటి వెంకటేష్‌ని హైదరాబాద్ లోని తన నివాసంలో నేస్తం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టిజి లింగం నేస్తం మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హీరో వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేస్తం తమిళనాడు ఇంచార్జ్ గండి సృజన్ పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నింటిని అర్హులైన పేదలకు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రు.15వేలు, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు రూ.12వేలు, మహిళలకు రూ.2500 భృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, పెన్షన్ల పెంపు, బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. ఎన్నికల సమయంలో రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలు ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా పథకాలను వర్తింప చేయాలని లేనట్లయితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, మంగారెడ్డి, వినోద్‌నాయక్, పరుశురాములు, రొండి శ్రీనివాస్, సీతారాములు, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థకు శుభాకాంక్షలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బిఆర్ఎస్ యువ నేత, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూరపాటి సాంబశివరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నల్లమోతు సిద్ధార్థను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నల్లమోతు సిద్ధార్థ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మార్గనిర్దేశంలో పనిచేస్తూ పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మట్టపల్లి సైదయ్యయాదవ్, పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, అంగోతు హాతీరాంనాయక్, మాలావత్ రవీందర్‌నాయక్, మదార్, బచ్చు సాయన్న, వెంకులు పాల్గొన్నారు.

## కూలీ రేట్ల ఒప్పందం పట్ల హర్షం



ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల భవన నిర్మాణ దినసరి కూలీల రేట్లు పెంచడానికి మేస్త్రీల సంఘం అంగీకరించడం పట్ల సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం రోజున భవన నిర్మాణ కార్మిక సంఘం మేస్త్రీలకు, దినసరి కూలీలకు మధ్య నూతన రేట్ల ఒప్పందం జరిగినట్లు ఆయన తెలిపారు. దినసరి కూలీలకు రోజుకు అదనంగా రూ. 50 పెంచివ్వడానికి మేస్త్రీల సంఘం ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందం ఒక ఏడాది పాటు కొనసాగుతుందన్నారు. కూలీ రేట్లు పెరగడం పట్ల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పాల నర్సింహ్మా, సంఘ నాయకులు గండమల్ల రాములు, రుద్రవరం మహేష్, నాగిళ్ళ రాజు, సిహెచ్ విజయ్, బిళ్ళపాటి వెంకటరెడ్డి, పాల పెద్ద నర్సింహ్మా, మంచాల గణేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ రీజియన్ సమావేశం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని స్థానిక కన్యకపరమేశ్వరి ఆలయంలో వాసవీక్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ రీజియన్ 2025 సమావేశాన్ని చైర్మన్ వెచ్చా సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమారుడి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్మన్ సతీష్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మిరియాల షత్రయ్య, లకుమరపు పాండురంగయ్య, రేపాల మంచుకొండ శ్రీనివాస్, కర్నాటి శ్రీను, జనార్ధన్, ఉట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం గోప రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో రూ.25,000 ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## దశదినకర్మలో మాజీ మంత్రి



**ప్రజాపక్షం/బొమ్మలరామరం :** మాజీ సర్పంచ్ చిలువేరు నారాయణరెడ్డి దశదినకర్మలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ధర్నాలో సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాష్ట్ర రాజధాని ఇందిరాపార్క్ వద్ద అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిబినగర్ మండల సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, గోస్కొండ నరసింహ జంగయ్య, శంకర్, హేమలత పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆయన ఫోటో ఫ్రేమ్‌ని బహుకరణగా ఇచ్చారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం /భువనగిరి:** భువనగిరి పట్టణంలో శ్రీ సీతారామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నూతన మున్నూరు కాపు పట్టణ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు పాశం భాస్కర్, ఉపాధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్నం శ్రీనివాస్, నువ్వుల సత్యనారాయణ, బుర్ర రాకేష్ తాడెం రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పోకల రవీందర్, కార్యదర్శులు బెల్లంకొండ ఉపేందర్, పోకల ఎట్టయ్య, కోశాధికారిగ చింతకింది కృష్ణమూర్తిలు ఎన్నికయ్యారు.

# బిసి సాధన సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** చట్ట సభలలో బీసీ లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి అడ్డగూడూరు మండల కేంద్రంలో శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య 77 సం.. దాటినా బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతున్నారని..ఇంకా 27 కులాలు సంచార జాతులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక, మున్సిపల్‌లో జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి తమ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల ఇంచార్జి పూజారి సైదులు, బాలెంల మల్లయ్య, పనికేర సత్యనారాయణ, తుప్పతి యాదగిరి పాల్గొన్నారు.

## దళిత ఉద్యోగిని అవమానపరిచి దాడి చేసిన వారిపై చర్యలు



**ప్రజాపక్షం /పెద్దఅడిశర్లపల్లి:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గ్రామంలో దళిత ఉద్యోగి కంబాలపల్లి రాములుపై అయ్యప్ప స్వాముల దాడిని ఖండిస్తున్నామని కెవిపిఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ అన్నారు. పీఏ పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్ లో మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. దళిత ఉద్యోగిని అవమానపరిచి దాడి చేసినందుకు వెంటనే అరెస్టు చేసి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఇక ముందు దళితులపై ఎస్‌సి, ఎస్‌టి మహిళలపై ఎలాంటి అవమానాలు అత్యాచారాలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి చర్యలు ఇకముందు జరిగితే ప్రభుత్వంపై ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెచ్చి దళితులంతా ఏకమై పోరాటాలకు సిద్ధమవుతారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నల్ల రామస్వామి,రావుల యాదయ్య,రఘుమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దగా పాలన



**ప్రజాపక్షం/వేములపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో దగా పాలన నడుస్తుందని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ లు అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి నేటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. రుణమాఫీ రైతు భరోసా అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. 25 లక్షల మందికి రుణమాఫీ చేయడంలో అన్యాయం జరిగిందన్నారు. రుణమాఫీ జరగని రైతులు బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని, స్పష్టమైన హామీ ప్రజలకు చేరడం లేదన్నారు. కెసిఆర్ మంజూరు చేసిన రైతుబంధు డబ్బులు అందించారు తప్ప రెండు పంటలకు ఎకరాకు 7500 చొప్పున 15000 రూపాయలు అందించాల్సిన రైతు భరోసాని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్‌ఎస్ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కాంట్రాగడ్డ గోపాల్ రావు, గౌరు శ్రీనివాస్, సైదిరెడ్డి, వెంకట్రెడ్డి, సందీప్, నాగరాజు, శంకర్, నగేష్, నాగయ్య, లింగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అర్హులైన పేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీతారాంపురంలో ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వేగవంతంగా లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా అందించాలని, ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆ ఇండ్ల సంఖ్యను పెంచాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, మామిడి పుల్లయ్య, పిట్టల రాణి, ఎర్రయ్య, సత్యం, మల్లేష్, సుధాకర్, జానకిరాములు, లక్ష్మీ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**ప్రజాపక్షం /నార్కెట్‌పల్లి :** మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు నిర్వహించారు. ఎల్లారెడ్డి గూడెం ఇందిరమ్మ కాలనీకి చెందిన రెబల్ టీమ్ కు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి టీషర్ట్స్ స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయని ప్రతి యువకుడు క్రీడల్లో ముందుండాలని అన్నారు. టోర్నమెంట్ లో గెలిచి ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దండు రవి, బోల్లెదు సైదులు, దండు శ్రీను, దండు శంకరయ్య, మాడగొని సైదులు, బొడ్డుపల్లి శంకరయ్య యూత్ సభ్యులు ఇంద్రకంటి శ్రీను, దండు జయరాం, ఇంద్రకంటి సురేష్, చింటు,గణేష్, మహేందర్ పాల్గొన్నారు.

## టిపిసిసి చీఫ్ మహేష్‌గౌడ్‌కు స్వాగతం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** నాగార్జున సాగర్‌లో గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి వెళుతున్న టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీప్ దాస్ మున్షీలు మార్గ మధ్యలో మండల కేంద్రంలోని పాల శీతలికరణ కేంద్రంకు ఆదివారం రాగా దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి, ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ మునుగోడు నియోకవర్గం అధ్యక్షుడిగా విష్ణు





**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం కాంగ్రేస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ మునుగోడు నియోజకవర్గం కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షుడుగా చండూరు మండలం కస్తాలకు చెందిన పెండ్యాల విష్ణు నియామాకం కాగ ఉపాధ్యక్షు డుగా దోనాల శ్రీనివాస్ రెడ్డి నియామకం అయ్యారు. చండూరు మున్సిపల్ సేవాదళ్ అధ్యక్షుడుగా కొలుగూరి అనిల్ నియామకం అయ్యారు. తమ నియామకానికి సహకరించిన మునుగోడు ఎంఎల్‌ఏ రాజగోపాల్‌రెడ్డికి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ఇంచార్జీ మనకల్ దాసుకి, కాంగ్రేస్ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్‌ను కలిసిన సందీప్‌రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ ప్రెసిడెంట్ కెసిఆర్‌ను మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుతకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డిలు ఎర్రవెల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ మాజీ శాసనసభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.s

## ఎమ్మెల్యే వీరేశంకు సన్మానం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నకిరేకల్ శాశనసభ్యులు వేముల వీరేశం ను ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి తో కలిసి నార్కట్ పల్లి ఎస్‌సి డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు గద్దపాటి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మేఘాన్స్ వియాన్ జన్మదిన వేడుక



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన కొండగడప ఫణిశ్వర్ హరిచందనల ప్రథమ కుమారుడు మేఘాన్స్ వియాన్ జన్మదినం సందర్భంగా ఆదివారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ బిక్షం, అశోక్, గోపాల్, శ్రీనయ్య, శ్రీనివ్వాస్, రామకృష్ణ, సంగీత, సంతోష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



## దీపాదాస్ మున్షీ, మహేష్‌కుమార్‌గౌడ్‌లకు శుభాకాంక్షల వెల్లువ

**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్జీ దీపాదాస్ మున్షీ, తెలంగాణ పిసిసి మహేష్‌కుమర్‌గౌడ్‌లను ఆదివారం నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి అతిధి గృహంలో దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో పాటు దేవరకొండ మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణసురేష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రంలోని విజయ్‌విహార్‌లో జరిగే గిరిజనుల ఎంపవర్‌మెంట్ కార్యక్రమానికి వెళుతున్న దీపాదాస్ మున్షీ, మహేష్‌గౌడ్‌లకు ఎంఎల్‌ఏ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు.

## పద్మశాలీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, నేరేడుచర్ల గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మార్కండేయ, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్, నాయకులు అశోక్‌కుమార్, మణిరత్నం, ప్రసాద్, నారాయణ, లక్ష్మీ నారాయణ, బ్రహ్మం, ప్రవీణ్, రవీందర్ పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్‌లో కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/దేవరకొండ:** నాగార్జునసాగర్ నియోకవర్గంలోని విజయ విహార్ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్జీ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సినియర్ నాయకులు జానారెడ్డి, ఎంపి రఘువీర్‌రెడ్డి, సహచర ఎంఎల్‌ఏలు జైవీర్‌రెడ్డి, బిఎల్‌ఆర్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య, టిపిసిసి జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్. తెలంగాణలో ఆదివాసి గిరిజనులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారం రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ తరగతులు జరగనున్నాయి.



## దివ్యాంగుల సంక్షేమానికి కృషి : ఎంఎల్‌ఏ జైవీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/నందికొండ:** దివ్యాంగుల సంక్షేమానికి తాము ఎప్పుడు ముందుంటామని దివ్యాంగులకు భగవంతుడు తప్పకుండా ఏదో ఒక విద్యలో నైపుణ్యత ఇచ్చి ఉంటాడని వాటికనుగుణంగా జీవనం సాగించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు రు జై వీర్ రెడ్డి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక విజయ్ విహార్‌లో జై వీర్ రెడ్డి దివ్యాంగులకు ఎలక్ట్రిక్ బ్యాటరీ సైకిళ్ళను తన సొంత ఖర్చుతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు చక్రాల సైకిల్ బ్యాటరీ సహాయంతో నడుస్తుందని దివ్యాంగులు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లాలన్నా చాలా కష్టపడల్సి ఉంటుందని అయితే వారు ఈ బ్యాటరీ మూడు చక్రాల సైకిల్ ద్వారా అతి సులభంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సులభంగా చేరుకోవచ్చని అన్నారు.ఇంకా దివ్యాంగులు ఎవరికైనా ఎలక్ట్రిక్ సైకిలు రాకపోయినా వారికి త్వరలోనే సైకిల్ అందివ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏదుల నుండి డిండికి నీటి మళ్లింపుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ పట్ల హర్షం



**ప్రజాపక్షం/డిండి:** ఏదుల నుండి డిండి ప్రాజెక్టులోకి నీటి మళ్లింపు( పెంపు) చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామమని ప్రభుత్వం నిర్ణయం, సిఎం రేవంత్‌రెడ్డి చొరవ, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ కృషితో ఎదుల నుండి డిండి ప్రాజెక్టులోకి నీటిని మళ్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆదివారం కాంగ్రెస్, సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డిండి, చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు జల సిరులు పారనున్నాయని కల సాకారం కానుందని, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 1800కోట్లు పెంచడం, శ్రీశైలం నుండి 60 రోజుల్లో 30 టీఎంసిల నీటిని మళ్లించి 3.41 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్న తరుణంలో రైతుల ఆశలు చిగురించే సందర్భం మొదలైందని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, యాదగిరి, శ్రీను, దామోదర్, కాషన్న, దామోదర్, వెంకటేష్, లక్పతి, లక్ష్మణ్, శ్రీనివాస్, సాయి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## 19న శ్రీవాణి విద్యాలయం స్వర్ణోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరిలో శ్రీ వాణి విద్యాలయం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 19న స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తూనట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆదివారం భువనగిరిలోని శ్రీవాణి విద్యాలయం పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ అధ్యాపకులు, పూర్వ పాలక మండలి సభ్యులను ఘనంగా సత్కరించాలని నిర్ణయించారు. అలాగే 1974 నుండి 2024 వరకు దేశ, విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఆహ్వానించి స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జగన్మోహన్ రెడ్డి పడమటి, డాక్టర్ గంజి రమేష్, దొంత లక్ష్మణ్,మధు, లక్కీరెడ్డి, సతీష్, నందు, శేషగిరిరావు, మంచి కంటి మనోహర్, అడ్డగట్ట వెంకటేష్, కాచం రాము, బెలి దే గణేష్, డోగిపర్తి ఓం ప్రకాష్, పొద్దుటూరి నాగేందర్, సదానందం, డాక్టర్ శ్రీవాణి, శిరీష పాల్గొన్నారు.

## ఐక్యతతో యాదవులు అభివృద్ధి చెందాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఐక్యతతో యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ స్టేట్ షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ సంఘం మిర్యాలగూడ కమిటీ క్యాలెండర్‌ను ఆయన యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కోఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్‌యాదవ్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పగిడి రామలింగయ్యయాదవ్, కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మల్లేష్‌యాదవ్, చిమట మదార్, మట్టపల్లి సైదులుయాదవ్, మలగ రమేష్, చల్లా నాగమ్మ, వెంకన్నయాదవ్, కృష్ణ, భిక్షం పాల్గొన్నారు.



## కెసిఆర్‌ను కలిసి మాజీ ఎంఎల్‌ఎ రవీంద్రకుమార్

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఎర్రబెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో కలిసి నల్గొండ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ మాజీ సిఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ఎంఎల్‌ఏలు పాల్గొన్నారు.



## ఉపముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ఆదివారం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పెంచిన కాస్మోటిక్ చార్జీల మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు భోజనం సరఫరా చేస్తున్నారా లేదా సమాచారం పైన ఆయన హైదరాబాద్ నుండి వరంగల్ వెళుతున్న సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బిసి మహిళా గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ శాఖ మహిళా గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగళి రెడ్డి, పొట్టొల్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, బండ రాగమే గౌడ్ సంధ్య, బసవయ్య, పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోయిన్, గౌరవాధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, నారగోని మహేష్ తదితరులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు వర్క్‌షాప్



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ల ప్రాజెక్టులు తయారు చేసే పద్ధతి మీద వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు ప్రిన్సిపల్ ఆఫ్ యూనివర్సిటీ కాలేజెస్ ఆఫ్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు తమ ప్రాజెక్టు తయారీకి ఇంటర్న్‌షిప్ల ఎలా చేయాలో అందులో ఉండేటువంటి సమస్యలు పరిష్కారాలు విలువైన సూచనలు విద్యార్థులకు అర్థవంతంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి, ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, కళాశాల ఏఓ పి. సునీత, కళాశాల హెచ్వోడి జి సురేష్, అధ్యాపక బృందం వీ రాధ, వీ లతా, సంపత్ భరత్, నాగరాణి య మునా నరేందర్, ఉమా క్రాంతి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త ఆలోచన యువత ముందుకు



**ప్రజాపక్షం /భువనగిరి రూరల్:** కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచన యువత ముందుకు సాగాలని డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ ONE STOP SOLUTION FOR YOUTH ఎన్జీవో ఆర్గనైజేషన్ ప్రారంభించారు. దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత వారి లక్ష్యాలు సాధించడానికి కావలసిన నిర్దేశాన్ని ఇస్తూ వారి ఎంచుకున్న రంగంలో రాణించడానికి కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్, మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్, వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రాజు, సెక్రెటరీ సంపత్ కుమార్ గౌడ్, గాజుల వెంకటేష్, శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## జిఒ విడుదల చేయకపోవడం శోచనీయం



**ప్రజాపక్షం/చండూరు :** అధికారులు ఇచ్చిన హామీ మేరకు సివిల్ సప్లయ్ కార్మికుల రేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు ఎంఎల్‌సి పాయింట్ వద్ద హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగన ఒప్పందం ప్రకారం హమాలీ కార్మికుల రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఎఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు నాగరాజు, పగిడిమర్రి రవి, గంటకంపు ధర్మజేత ,కావలి రాజు, సురేష్ ,కుమార్ పాల్గొన్నారు.